మహిళా దినోత్సవ వేడుక

ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో శనివారం కచ్చపీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ చేతులు మీదుగా అవార్డు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సమాచార పౌర సంబంధాల శాఖ తిరుపతి డివిజనల్ పీ.ఆర్.ఓ ఈశ్వరమ్మ

తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త :

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

నేటి నుండి తిరుమలరాయుని తెప్పోత్సవాలు

తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి: ఫాల్గుణమాసంలో తిరుమలరాయుని వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు ఆరంభమవుతున్నాయి. నేటి నుండి వరుసగా ఐదురోజులు ఈ ఉత్సవాలు జరిగేలా టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే తెప్పను నిర్మించిన టిటిడి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్సు అధికారులు శనివారం రాత్రి విద్యుత్‌దీపాల కాంతులతో తెప్పను ప్రయోగాత్మకంగా పరిశీలించారు. సర్వాంగసుందరంగా, ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా తీర్చిదిద్దారు. ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో నేడు ఆదివారం సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి భక్తులకు అభయమిస్తారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు

సమాజాభివృద్ధిలో మహిళ పాత్ర కీలకం : జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కలెక్టర్

చిత్తూరు రూరల్, మార్చి 8 ప్రభాతవార్త: ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో శనివారం జిల్లా స్త్రీసంక్షేమశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా మహిళా సమాఖ్యలు సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాయి, ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి రోజూ మహిళలు మహిళా దినోత్సం జరుపుకునేలా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి పురుషుడు మహిళ పట్ల గౌరవంగా వుండాలన్నారు. అలాగే మహిళా సాధికారికతకు తోడ్పడాలన్నారు.సమాజ వికాసానికి సమాజ అభివృద్ధిలో మహిళల ప ఆత్ర కీలకమన్నారు. మేయర్ అముద మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే బాధపడే స్థాయి నుండి గరి ్వంచే స్థాయికి వచ్చామన్నారు. ప్రతి స్త్రీ తమ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కృషి చేయాలన్నారు. అలాగే పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ యావత్ ప్రపంచం మహిళల మీద ఆధారపడి వుందన్నారు. సమాజం మహిళల చేత నిర్మించబడి, మహిళల వల్ల అభివృద్ధి చెంతుతుందన్నారు. ప్రతి కుటుంబంలో మహిళ ప్రత్యేకపాత్రం పోషిస్తుందన్నారు. ఇంటి ప్రగతి, అబివృద్ధి, సంక్షేమం వంటివి మహిళపై ఆధారనడి వుంటుందన్నారు. ప్రతి మహిళమనోధైర్యంతో బతకాలని,కనికరంతో కాదన్నారు. గతంలో సీఎం స్వర్గీయ ఎన్టీ ్టర్ మహిళలకు పురుషులతో పాటు సమాన ఆస్థి హక్కులను కల్పించారన్నారు. మన రాష్ట్రంలో మహిళల మార్పు ఎన్టీర్‌తో ప్రారంభమయిందన్నారు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. చుడా ఛైర్మన్ కఠారి హేమలత మాట్లాడుతూ ప్రతి మహిళ తమను తాము గౌరవించుకుని ప్రతి పనిని సంకల్పంతో చేయడం వల్ల సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలకు విద్య, ఉద్యోగం, భద్రత కల్పించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమన్నారు. భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పీ స్థాండింగ్ కమిటి ఛైర్మన్ భారతి, డీసీహెచ్ఎస్ డాక్టర్ వరలక్ష్మీ, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర సుధారాణి, రాష్ట్ర టీడీపీ మహిళా విభాగ వైస్ ఛైర్మన్ వైవి. రాజేశ్వరి, డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి, ఐసీడీఎస్ పీడీ వెంకటేశ్వరి, డీడీ ఐఅండ్‌పీఆర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగ చుడా ఛైర్మన్ కఠారి హేమలత జిల్లా మహిళా అధికారులను

ఘాట్‌లో గజ "భయం"!

గుంపులుగా సంచారం
-భక్తులు అలర్ట్‌గా ఉండాలని అటవీశాఖ హెచ్చరిక

తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో గజరాజుల భయం వెంటాడుతోంది. మూడురోజులుగా వరుసగా ఏనుగుల గుంపు అడవిలోంచి ఘాట్‌రోడ్డు దాటుతూ భక్తులకు, వాహనదారులకు కనిపించడంతో వణికిపోతున్నారు. ఏనుగులు పదివరకు గుంపుగా హల్‌చల్ చేస్తుండటం, సాయంత్రం వేళ వాహనదారులు, భక్తులు రోడ్డుపై ప్రయాణిస్తుండటంతో ఎప్పుడు ఏనుగులు ఎలా దాడిచేస్తాయనే భయంపట్టుకుంది. అటవీశాఖ అదికారులు కూడా భక్తులు గుంపుగా వెళ్లాలని, వాహనదారులు జాగ్రత్తగా ఘాట్‌లో దిగాలని హెచ్చరించారు. మొదటిఘాట్‌లో ఏడోమైలు వద్ద గజరాజులు గుంపు బీభత్సం సృష్టించాయి. శేషాచలంఅడవిలో తిరుమల ఘాట్‌లో ఏనుగులగుంపు వేసవి ఆరంభానికి ముందే వెదురుపొదలపై దాడిచేస్తున్నాయి. దారితప్పి నీటికోసం వెతుక్కుంటూ ఇటుగా వచ్చేస్తున్నట్లు అటవీఅధికారుల సమాచారం. శుక్రవారం రాత్రి కూడా ఏనుగుల గుంపు ఘాట్‌లో రోడ్డును దాటాయి. అప్పటికే భక్తులు భద్రత సిబ్బంది, అటవీసిబ్బందికి సమాచారాన్ని ఇవ్వడంతో పెద్దసంఖ్యలో సిబ్బంది చేరుకుని ఏనుగుల గుంపును అడవిలోకి వెళ్ళగొట్టారు. అడవిలోఏనుగుల పాదముద్రలు, అవి వేసిన పేడ ఆధారాలతో పదివరకు ఏనుగుల గుంపు ఇటుగా దారితప్పి వచ్చినట్లు కనుగొన్నారు.

శ్రీసిటీలో మహిళా దినోత్సవ వేడుకల్లో
షార్ మహిళా శాస్త్రవేత్తలు

శ్రీసిటీలో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శాస్త్రవేత్తలు, ఉద్యోగులు

సత్యవేడు, మార్చి 8 ప్రభాతవార్త: వివిధ రంగాల్లో మహిళల ప్రాధాన్యతను గుర్తిస్తూ శ్రీసిటీ, స్థానిక పరిశ్రమలు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. షార్ మహిళా శాస్త్రవేత్తలు, శ్రీసిటీ మహిళా ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యాక్షన్‌ను వేగవంతం చేయండి అనే థీమ్‌తో జరుపుకుంటున్నారు. మహిళల పురోగతిని వేగవంతం చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా వ్యూహాలు, వనరులు, కార్యకలాపాలను గుర్తించి వాటి అమలుకు మద్దతు ఇవ్వడంతో పాటు మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలన్న లక్ష్య సాధనకు సంబంధించిన కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడం ఈ థీమ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. కార్యక్రమానికి హాజరైన మహిళా ఉద్యోగులను ఉద్దేశించి విమలకుమారి, లత, మమతా సన్నారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ రంగాల్లో స్త్రీల పాత్ర, ప్రభావం పెరుగుతోందని చెబుతూ, పలు అనుభవాలను పంచుకున్నారు. వేడుకల్లో భాగంగా షార్ మహిళా శాస్త్రవేత్తలు శ్రీసిటీ పరిసరాల్లో ప్రగతిని పరిశీలించారు. స్థానిక హావెల్స్, పెప్సికో పరిశ్రమలను సందర్శించి, పారిశ్రామిక కార్యకలాపాలను వీక్షించారు. పరిశ్రమల శ్రామికశక్తిలో మహిళల భాగస్వామ్యం, పని సంస్కృతి, మహిళా సాధికారతను ప్రోత్సహించే పర్యావరణ వ్యవస్థను శాస్త్రవేత్తలు ప్రశంసించారు. ఇంకా డైకిన్ ఇండియా, బ్లూ స్టార్, హావెల్స్, మొండెలెజ్, వెస్ట్ ఫార్మా, పెప్సికో పరిశ్రమల్లో మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

లోకక్షేమం శ్రీవారి నామజపం!

-సేవకులుగానే ఉద్యోగులు నామసంకీర్తనలు

తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి: నుదుటిన తిరునామం ధరించి వాళ్ళంతా దేవదేవుని చెంత సేవకులుగా విధులు నిర్వహిస్తున్న అధికారులు, స్వామివారి వాహనమోతదారులు. ప్రతి శనివారం తిరుమల ఆలయ మాఢవీధుల్లో భక్తిభావం ఉట్టిపడేలా హరినామ సంకీర్తనలు చేస్తూ ప్రదక్షణలు చేస్తారు.లోకకల్యాణం...ప్రజల ఆయురారోగ్యాలు, శాంతివర్థిల్లాలని ఆకాంక్షిస్తూ ఈ హరినామసంకీర్తనలతో మాఢవీధులు మారుమోగాయి. శనివారం ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, పార్థసారధి, వాహన ఇన్‌స్పెక్టర్, వాహనమోతదారులు సాంప్రదాయదుస్తుల్లో నుదుటిన నామం ధరించి ఈ హరినామసంకీర్తనలు ఆలపించారు. భక్తులకు మరింత భక్తిని చాటిచెప్పారు.

గణనాధుని సన్నిధిలో
బిజెపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

కాణిపాకం, మార్చి 8 ప్రభాతవార్త: బిజెపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి శనివారం ఉదయం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆమెకు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆమె స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆమెకు వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనంచేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, మాజీ రాస్యసభ సభ్యురాలు ఎన్‌పి.దుర్గా రామకృష్ణ, జిల్లా బిజెపీ అధ్యక్షుడు ఎస్.జగదీశ్వరనాయుడు, ఉపాధ్యక్షుడు కెవి.చంద్రమోహన్, ఆలయ రాష్ట్ర కార్యదర్శి కండిగ ఉమ, బి.జెపీ నాయకులు సునీల్ , రమాదేవి, భానుప్రకాష్, కుమార్, పరదేశి, మునీంద్రాచ్చారి, లోకేష్ టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

అడవిలో చొరబడుతున్న 8మంది అరెస్టు

- 3 పిడి లేని గొడ్డళ్లు రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనం

తిరుపతి కార్పొరేషన్, మార్చి 8, ప్రభాతవార్త శ్రీకాళహస్తి ఏర్పేడు మండలంలోని అటవీ ప్రాంతంలో చొరబడుతున్న 8మంది వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారి నుంచి 3పిడి లేని గొడ్డళ్లు, రవాణాకు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్సీ పీ. శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ జి బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఆర్ ఎస్ ఐ వినోద్ కుమార్ టీమ్ శ్రీకాళహస్తి ఏర్పేడు మండలంలోని అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. స్థానిక అటవీ అధికారులు ఎఫ్ ఆర్ ఓ పీ లోకేష్, ఎఫ్ బీఓ కె. పురుషోత్తం, కె. రెడ్డప్పల సహాయంతో పాపానాయుడు పేట బత్తినయ్య కాలనీ వైపు వెళ్లగా అక్కడ ఒక వాహనం కనిపించింది. వాహనంలోని వ్యక్తులు టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వారిని వెంబడించి 8 మందిని పట్టుకున్నారు. వారిని తమిళనాడుకు చెందిన వారు గానూ, కారు డ్రైవర్ ఆంధ్రకు చెందిన వ్యక్తిగాను గుర్తించారు. వారిని అరెస్టు చేసి తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సావిత్రమ్మ మహిళా కళాశాల వార్షికోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న దగ్గుపాటి పురందేశ్వరి

చిత్తూరురూరల్, మార్చి 8 ప్రభాతవార్త: చిత్తూరుపట్టణంలోని సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల 43వ వార్షికోత్సవం, మహిళా దినోత్సవంను ప్రిన్సిపాల్ డా.కె.మనోహర్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంటుసభ్యురాలు, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి మాట్లాడుతూ మన మాతృభాష కన్నులాంటిదనీ, ఇతర బాషలు కళ్లద్దాల వంటివని కంటిచూపు వుంటేనే కళ్లద్దాలు పనిచేస్తాయని, మాతృభాషను మరువకుండా ఇతర భాషలను సైతం నేర్చుకోవాలన్నారు. మహిళలు ఎక్కడ గౌరవింపబడుతారో అక్కడ ఆప్రాంతం ఆ దేశం అభివృద్ధి చెందుతున్నారు. అనంతరం కళాశాలలోని 9 గ్రూపులలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు కీర్తిశేషులు శ్రీమతి సంధ్య శ్రీరామగారిచే శ్రీమతి ఎంపి సావిత్రమ్మ బంగారుపతకాలను డాక్టర్ పురందేశ్వరి చేతుల మీదుగా అందజేసారు. అలాగే అమెరికాకు చెందిన బి రాజశేఖరనాయుడు, శ్రీమతి బి స్వర్ణలతలు సమర్పించిన శ్రీ ఎన్‌పి సి నాయుడు ఓసి ఉపకార వేతనం రూ.లక్షను 19మంది విద్యార్థులకు అందజేసారు. కార్యక్రమంలో సిపిడిసి సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరచౌదరి, మాజీ ఎంపి శ్రీమతి దుర్గారామక్రిష్ణ, చుడా ఛైర్మెన్ కఠారి హేమలత, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

గజరాజుల దాడులు

-వరి, మామిడి, సపోటా పంటలు ధ్వంసం

ఐరాల, మార్చి 8 ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాల సమీపంలోని పంటపొలాలపై రెండు ఏనుగులు శుక్రవారం రాత్రి దాడులు చేసి పలువురు రైతులకు చెందిన పంట పొలాలను ధ్వసం చేశాయి. శుక్రవారం రాత్రి రెండు ఏనుగులు మండలంలోని దివిటివారిపల్లె, 35 యర్లంపల్లె గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాలలపై దాడులు చేసి పలు రకాల పంటలను ధ్వంసం చేశాయి. ఈమేరకు దివిటివారిపల్లెకు చెందిన మునికృష్ణ, రెడ్డెప్పలకు చెందిన వరి పంటను, ఏనుగులు దాడులు చేసి ధ్వంసం చేశాయి. అలాగే 35 యర్లంపల్లెకు చెందిన రవికుమార్‌కు చెందిన వరి పంట, సుబ్రమణ్యం యాదవ్‌కు చెందిన మామిడి, సపోటా, అరటి పంటలను, పంటలకు వేసిన పెన్సింగ్ కూసాలు, కంచెను ధ్వంసం చేశాయి. బాధిత రైతులు ఆదివారం అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా అటవీశాఖ ఎఫ్‌బిఓ రెడ్డిప్రసాద్ ఆధ్వర్యంలో అటవీశ్ సిబ్బంది సరకల్లు అటవీ ప్రాంతానికి తరిమివేశారు.అలాగే ఏనుగుల దాడుల్లో జరిగిన పంట నష్టం అంచనా వేశారు. ఏనుగుల దాడుల్లో రైతుల పంటపొలాలకు సుమారు 50 వేల రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది.

సృష్టికి మూలం స్త్రీ మూర్తి... ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

రేణిగుంట మార్చి 8 ప్రభాతవార్త సృష్టికి మూలం స్త్రీ మూర్తి అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి రాస్ (రాష్ట్రీయ సేవా సమితి) కార్యాలయం నందు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ముఖ్యఅతిథి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి రాస్ జనరల్ సెక్రెటరీ వెంకటరత్నం నాయుడు, అధ్యక్షులు సురేంద్ర, విశిష్ట అతిథులు తిరుపతి జిల్లా కోఆపరేటివ్ అధికారి లక్ష్మి, రాష్ట్రీయ సేవా సమితి జాయింట్ సెక్రెటరీ మమత సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మహిళల కోసం కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించారు. పలువురికి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మరి కొంతమంది వృద్ధులకు, వికలాంగులకు వాకర్లు, చేతి కర్రలు అందజేశారు. వివిధ రంగాల్లో నిష్టాగరిష్ఠులైన మహిళామతల్లులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సృష్టికర్త బ్రహ్మ అయినప్పటికీ ఆ సృష్టికర్తను సృష్టించింది అమ్మేనని అన్నారు. మనం పూజించే దేవుళ్ళు కూడా అమ్మకు బిడ్డలేనన్నారు. స్త్రీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న రాస్ సంస్థను సంస్థ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో రాస్ సంచాలకులు నాగరాజు, వివిధ విభాగాల ప్రాజెక్ట్ ఆఫీసర్లు వెంకటేష్, రమేష్ రెడ్డి, రాస్ ప్రతినిధులు నాగేశ్వర్, భారతి, అన్బగాలన్, టిడిపి కరకంబాడి క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు, రేణిగుంట టిడిపి మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, టిడిపి నాయకులు మునుస్వామి నాయుడు, టిడిపి నేతలు కె వి చలం, పాడి రాజేంద్ర, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు త్వరలో ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం : ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, మార్చ్8, ప్రభాతవార్త ఆర్టీసీ బస్సుల్లో త్వరలో మహిళలకు ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్లరామకృష్ణ తెలిపారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వెంకటగిరిలోనే ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో ప్రతిభావంతులైన పలువురు మహిళలను సన్మానిం చారు. ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలకు ప్రభుత్వం పాసు లు ఇచ్చే యువచరణలో ఉన్నట్లు తెలిపారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్ పర్సన్ దొంతు శారద మాట్లాడుతూ తనకు చైర్ పర్సన్ పదవి ఇచ్చింది కూడా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అని తెలిపారు. సిడిపిఓ శంషాద్ బేగం, మాజీ చైర్ పర్సన్ దొంతు శారద, ఎంపీపీ తనుజా రెడ్డి తదితరులను ఎమ్మెల్యే సత్కరించారు. 48 కోట్ల 43 లక్షల రూపాయల రుణాల చెక్కును మెప్మా మహిళలకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనుజ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, టిడిపి నాయకులు సత్యనారాయణ, కోటేశ్వర్ రెడ్డి, సిఐ ఏవి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఓటేరు చెరువు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం

వామపక్షాలు, జనసేన పార్టీ నేతలు

తిరుపతిరూరల్, మార్చి 8 ప్రభాతవార్త: ఓటేరు చెరువు కబ్జా గురి కాకుండా రక్షించి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వామపక్షాల నేతలు, జనసేన నాయకులు డిమాండ్ చేసారు. శనివారం ఓటేరు చెరువును పరిశీలించి, రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు తొలగింపుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం జిల్లా కార్యధర్శి మురళి, వందవాసి నాగరాజు, ఆర్‌పిఐ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ భూకబ్జాదారులు ఓటేరు చెరువును పూడ్చి వేయడంపై వామపక్షాల నాయకులు మండిపడ్డారు. భూ కబ్జాదారుల పట్ల జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు...దీని వెనుక ఎవరికి ప్రయోజనం ఉందని దుయ్యబట్టారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు ప్రత్యక్షంగా ప్రెస్‌మీట్ పెట్టి, మా భూములలో మేమే మట్టిని పూడ్చుతున్నామని చెప్పిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు చెరువులో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు తొలగింపు సరికాదన్నారు. ఓటేరు చెరువు ఆక్రమణపై అసెంబ్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేసారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న ఓటేరు చెరువును రాత్రివేళలలో పూడ్చివేస్తుంటే రెవెన్యూ అధికారులు నిమ్మకునీరేత్తినట్లుగా ఉన్నారన్నారు. ఓటేరు చెరువును కలెక్టర్ పరిరక్షణ బాధ్యతలు చేపట్టకపోతే ప్రజలందర్ని చైతన్యపరిచి, పోరాటం చేసి చెరువును కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, నగర కార్యధర్శి విశ్వనాథ్, నగర కార్యవర్గ సభ్యులు పద్మనాభరెడ్డి, ఎండి రవి, గోవిందస్వామి, శ్రీరాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు దేవర మనోహర్ మాట్లాడుతూ 2014లో నెలరోజుల గవర్నర్ పాలనలో కొందరు అవినీతి అధికారులతో కబ్జాదారులు కుమ్మకై రెవెన్యూ రికార్డులను తారుమారు చేసారన్నారు. చెరువు పరిరక్షణ పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే ఆమరణ దీక్ష చేస్తామని హెచ్చరించారు.

ఎస్టియుచే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

పుంగనూరు, మార్చి 8, ప్రభాతవార్త ఎస్ టి యు పుంగనూరు రూరల్, అర్బన్ శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని, పురుషుల కంటే ఏమాత్రం తక్కువ కాకుండా ఏ రంగంలోనైనా ప్రావీణ్యం సాధించే మనోధైర్యం, తెలివితేటలు నేటి మహిళలకు ఉన్నాయని కొనియాడారు. ఎస్టీయు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బోడే మోహన్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా అత్యధిక శాతం మహిళలే ఉన్నారని, అదే విధంగా నాయకత్వ బాధ్యతలు తీసుకోవడానికి మహిళలు ముందుకు రావాలని తెలియజేశారు. మండల అధ్యక్షులు హరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత కొరకు ప్రభుత్వాలు మహిళల కొరకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని, మహిళలపై జరిగే అఘాయిత్యాలను ఎప్పటికప్పుడు ఖండించాలని తెలియజేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సరస్వతమ్మ, రాజకుమారి మరియు పుంగనూరు సహకార బ్యాంకు మేనేజర్ రాధా రాణి, ఉషారాణి నేటి సమాజంలో మహిళల యొక్క పాత్ర, మహిళల యొక్క బాధ్యతలను చక్కగా వివరించడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు శ్రీధర్, సుధాకర్, బుడ్డన్న, మంజునాథ్, వెంకటరమణ, రమేష్ బాబు, శివ శంకర్, కృష్ణమూర్తి, తులసీదాస్, శ్రీరాములు రెడ్డి, వెంకట్ రెడ్డి, మురళీమోహన్, గోపీనాథ్, చిరంజీవి, మహిళా నాయకులు దీపారాణి, సుమల, సుమిత్ర, పద్మజ, రేవతి,,భాగ్యమ్మ, పార్వతమ్మ, గంగులమ్మ, లక్ష్మీదేవి, షహనాజ్ బాను, మాధవి సురేఖ, షాహినా, నాగరత్నమ్మ, రాణి, సంధ్యారాణి, రాధిక, గాయత్రి, మరియు అధిక సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు, పిఆర్పీలు, ఎం ఆర్ సి మరియు భవిత సిబ్బందిపాల్గొన్నారు.పాల్గొన్న వారికి ఎస్ టి యు నాయకులు రోజా పూల మొక్కలను బహుకరించారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో 428 కేసుల పరిష్కారం

పలమనేరు,మార్చి 8,ప్రభాతవార్త: పలమనేరు నూతన కోర్టు భవన ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 428 కేసులను పరిష్కారం జరిగినట్లు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్,సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఆదినారాయణ తెలిపారు.జాతీయ లోక్‌అదాలత్‌లో సివిల్ కేసులు 12,క్రిమినల్ కేసులు 393,బ్యాంకు రికవరీ కేసులు 23 మొత్తం 428 కేసులను రాజీ మార్గంలో పరిష్కరించామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఉమాదేవి,జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి లిఖిత,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా పిఇఎస్ వైద్య కళాశాల ప్రొఫెసర్ డా॥ మోహన రూప హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో మహిళల శక్తిని ఆపేవారు లేరని పేర్కొన్నారు. పురుషులతో సమానంగా మహిళలు రాణించాలని సూచించారు. బిసిఎన్ గ్రూప్స్ చైర్మన్ బిసి నాగరాజ్ మాట్లాడుతూ ఇరవయ్యవ శతాబ్దం ఆరంభంలో కార్మిక ఉద్యమాల ఫలితంగా మహిళా దినోత్సవం ఏర్పడిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో నేడు రాణిస్తుండడం గర్వకారణమన్నారు.వైస్ చైర్మన్ డా॥ సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్‌డా॥ భాస్కరన్, ఆర్‌అండ్‌డి డైరెక్టర్ డా॥ కోదండరామయ్య, సత్యవాణి, పిఆర్వో ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కుప్పంరూరల్ : మండలంలోని చెక్కునత్తంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా జరిపారు. పంచాయతీలో సీనియర్ మహిళలు, మహిళా ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ కార్యదర్శి చెక్కునత్తం మణి, కార్యదర్శి మురళి, నేతలు మునిరత్నం ఆచారి, తిమ్మప్ప, రాము, వెంకటాచలం, కృష్ణప్ప, సుబ్రమణ్య ం, మహిళలు పాల్గొన్నారు.

శాంతిపురం : శాంతిపురంలో మహిళా దినోత్స వాన్ని ఘనంగా జరిపారు. మండల కార్యాలయంలో ఎంపిడిఒ ప్రేమ్‌రాజ్‌కుమార్ అధ్వర్యంలో మహిళా ఉద్యోగుల్ని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎవిజయరాం,కార్యదర్శిఅశ్వత్‌నారాయణమహిళాసిబ్బందినిసత్కరించారు.మహిళాఉద్యోగులుపాల్గొన్నారు.

టెంకాయచెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త మండలంలోని ఎన్. కొత్తపల్లి సమీపంలో కొబ్బరికాయలు కోసేందుకు చెట్టు ఎక్కిన ఓ వ్యక్తి చెట్టుపైనుంచి కిందపడి మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. గ్రామానికి చెందిన కదిరప్ప కుమారుడు శాంతమూర్తి (39) టెంకాయలు విక్రయించేవాడన్నారు. ఇతను టెంకాయచెట్లు లీజుకు తీసుకుని కాయలు కోసి విక్రయించేవాడు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం చెట్టునుంచి కాయలు కోసేందుకు చెట్టు ఎక్కగా జారిపడి మృతి చెందాడన్నారు.కుటుంబీకులఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శాంతిపురం, మార్చి 8 ప్రభాతవార్త స్థానిక 132/33కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఆదివారం ఉదయం 8గంటలనుంచి 10గంటల దాకా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కో డిఇ హిమ్మత్ సాగర్ తెలిపారు. శాంతిపురం, రామకుప్పం, వి.కోట మండలాల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రాథమిక విద్య జీవితానికి పునాది

శాంతిపురం, మార్చి 8 ప్రభాతవార్త ప్రాథమిక విద్య జీవితానికి పునాది అని తహశీల్దార్ శివయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక వివేకానంద పాఠశాల 21వ వార్షికోత్స వంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో చదువులు వేరని ఇప్పటి చదువులు వేరన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కరస్పా ండెంట్ ఆశా శంకరప్ప మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు ఉన్నతస్థాయిలో ఉన్నారని అది తమకు ఎంతో ఆనందం కలిగిస్తోందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో గ్రీష్మ, అమ్ముమాలతి, సుబ్రమణ్యం, ఆనంద్, శశి, నవనీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జెసిబి యంత్రాలతో సాగుతున్న ఉపాధిహామీ పనులు

వి.కోట, మార్చి 8 ప్రభాతవార్త కూలీలు చేపట్టాల్సిన ఉపాధిహామీ పనులను జెసిబి యంత్రాలతో చేస్తూ కొందరు పథకం లక్ష్యాన్ని మండలంలో నీరుగార్చుతున్నారు. కృష్ణా పురం పంచాయతీ కొడగల్లు, మోట్లపల్లి, కృష్టాపురం తదితర గ్రామాల్లో కొందరు నేతలు ఉపాధిపనులను పట్టపగలే జెసిబి యంత్రాలతో నిర్వహిస్తున్నారు. మామిడి తోటల్లో కుంటలు తవ్వడం వంటి పనులు చేపడుతున్నారు. అనంతరం పైపై మెరుగులు దిద్ది బిల్లులు పొందుతున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అయితే పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి పనుల్లో యంత్రాల వాడకం నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు.

డిఎస్సీఎంపిక జాబితాలు బహిర్గతం చేయాలి

చిత్తూరురూరల్, మార్చి 8 ప్రభాతవార్త: 1984 డిఎస్సీ నుంచి అన్ని డిఎస్సీల రోస్టర్ కం మెరిట్ ఎంపిక జాబితాలు జిల్లాల వారిగా వెబ్‌సైట్‌లో వుంచాలని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ వి. రెడ్డిశేఖరరెడ్డి డిమాండ్ చేసారు. జాబితాలు వెబ్‌సైట్‌లో వుంచకుండా టీచర్లతో చెలగాటం ఆడుతున్నారనీ, లిస్టులు బహిర్గత పరిస్తే జాబితాలో తప్పుల సవరణకు అవకాశం వుంటుందన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు జిల్లా కేంద్రానికి రావడం సరికాదని, డ్రాయింగ్ అధికారుల వద్ద సవరణలు చేసుకొనే విధంగా వెసులు బాటు ఇవ్వాలని కోరారు.

తవణంపల్లెలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

తవణంపల్లె, మార్చి 8 ప్రభాతవార్త: మండల కేంద్రం తవణంపల్లెలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. తవణంపల్లె, ఐరాల మండలాలకు చెందిన పశుసంవర్ధకశాఖ, వ్యవసాయశాఖలలో పనిచేసే అధికారులు, సిబ్బంది తవణంపల్లె ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి వ్యసాయశాఖ ఏడీ మురళీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వీరు వివిధ రకాల ఆటల, పాటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం పలువురు అధికారులు, సిబ్బందిని సత్కరించారు. ఈకార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ డాక్టర్ లావణ్య, డాక్టర్ పల్లవి, డాక్టర్ ఝాన్సిలతో పలువురు మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందంజ

కాణిపాకం, మార్చి 8 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో వుండాలని కాణిపాకం ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంను కాణిపాకం దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో దేవస్థానంలో వివిధ విభాగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ.కృష్ణారెడ్డి, ధనుంజయ, హరిమాధవరెడ్డి,ప్రసాద్, సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంచే

కాణిపాకం, మార్చి 8 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు వి.శివయ్య, కార్యదర్శి, హరిప్రసాద్‌రెడ్డిలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈసందర్భంగా మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. అలాగే పాఠశాల విద్యార్థినిలకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ ధనలక్ష్మీ, మెడికల్ ఆఫీసర్‌లు డాక్టర్ స్వాతి సింధూర, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ లావణ్య, ఈఓపీఆర్డీ కుసుమకుమారి, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు ఎ.భాగ్యమేరి, కార్యదర్శి లలిత, కోశాధికారి శైలజ, చిత్తూరు తాలూకాఅధ్యక్షులుమోహన్, పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్‌లతో పాటు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

కొత్త గోనెపల్లెలో వ్యవసాయ విద్యుత్ వైర్లు చోరీ

తవణంపల్లె, మార్చి 8 ప్రభాతవార్త: మండలంలోని టి.పుత్తూరు పంచాయతీ కొత్త గోనెపల్లెకు చెందిన పలువురు రైతులకు చెందిన వ్యవసాయ పొలాల్లోని విద్యుత్ వైర్లును శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు బాధిత రైతులు తెలిపారు. ఈమేరకు కొత్త గోపెపల్లెకు చెందిన సిద్దయ్య, శ్రీనివాసులురెడ్డి,గోపీనాథ్, దేవరాజులు, మోహన్‌రెడ్డిలకు చెందిన వ్యవసాయ బోర్లుకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లును బోరు నుండి స్టాటర్ వరకు వున్న వైర్లును కత్తిరించి ఎత్తుకెళ్ళిపోయినట్లు బాధిత రైతులు తెలిపారు. వ్యసాయ బోర్లు వద్ద అమర్చిన విద్యుత్ వైర్లును ఎత్తుకెళ్ళడంతో ఏమి చేయాలో అర్థం కావడం లేదని బాదిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చోరీ ఘటలనై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

మహిళలే సమాజానికి మార్గదర్శకులు

పుంగనూరు, మార్చి 8, ప్రభాతవార్త మహిళలే ప్రపంచానికి మార్గదర్శకులనీ, మహిళలు పయనించిన బాటలోనే ఆదిమానవుడు సైతం ముందుకు నడిచారని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ మూర్తి అన్నారు శనివారం ఆయన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు కవిత, బీజేపీ మహిళా అధ్యక్షురాలు మల్లికా రాణిల సారధ్యంలో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి మహిళా ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలతో కార్యక్రమం ప్రారంభించారు. తెలు గు మహిళ అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ ఆధునిక మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారన్నారు. బిసి సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి మాట్లాడుతు స్త్రీ శక్తి అసాధారణమైనదని, ఆమె ఎక్కడ పని చేసినా కూడా ఆ ప్రదేశం భోగ భాగ్యాలతో వర్ధిల్లుతుందన్నారు. వాల్మీకి సంఘం అధ్యక్షులు గంపల గంగరాజు మాట్లాడుతు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం పుంగనూరు లో నిర్వహించుకోవడం చాలా గర్వాంగా భావించాలని, ఇక ముందుకు కూడా సంఘం తరపున మహిళలు ముందుకు రావాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శ్రీనివాసులు, నవీన్, జి. ఎం షభానా, ప్రతిభ, సునీత, చిట్టెమ్మ, మహిళలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో పలు కేసులు పరిష్కారం

పుంగనూరు రూరల్, మార్చి 8, ప్రభాతవార్త లోక్ అధాలత్‌లోని కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. రాజీకి వచ్చిన కక్షిదారుల కేసులను న్యాయమూర్తులు ఆరిఫా షేక్, కృష్ణవంశీలు పరిష్కరించారు. వారు మాట్లాడుతూ ఇరు పక్షాల కక్షిదారులు రాజీ పడే క్రమంలో సత్వర న్యాయం పొందడానికి లోక్ అదాలత్ ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు.

గడ్డివామి దగ్ధం : రూ. 30వేలు ఆస్థినష్టం

చౌడేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త గడ్డివామి దగ్ధమై రూ. 30వేలు ఆస్థినష్టం వాటిళ్ళిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. పుంగ నూరు అగ్నిమాపక అధికారి సుబ్బరాజు కథనం మేరకు.. .మండలంలోని ఆమినిగుంట పంచాయతీ నూనెముద్దనపల్లి శివారు ప్రాంతంలో వెంకట్రెడ్డికి గడ్డివామి వుంది. రైతు అజాగ్రత్త మూలంగా వామికి నిప్పంటుకొంది. చుట్టుపక్కల వారు ఆర్పే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. పుంగనూరు నుంచి అగ్నిమాపక సిబ్బంది తరలివచ్చి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. అ ప్రమాదంలో రూ. 30వేలు ఆస్థినష్టం వాటిళ్ళిందని సుబ్బరాజు తెలిపాడు.

ఆధునిక వ్యవసాయాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి

పలమనేరు,మార్చి 8,ప్రభాతవార్త: నేటి ఆధునిక ప్రపంచంలో రైతులు ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకుని పంటలలో అధిక దిగుబడులు సాధించాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి రైతులకు సూచించారు.స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద శనివారం రైతులకు ప్రభుత్వ రాయితీ పరికరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు విస్తారంగా మామిడి పంట సాగు చేస్తున్నారని వాటిని ఆధునిక పద్ధతులను పాటించి అధిక దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో 82 మంది రైతులకు రూ.కోటి విలువ చేసే సూక్ష్మసేద్య పరికరాలను పంపిణీ చేశారు.ఉద్యాన పంటలలో అంతర సేద్యానికి ఉపయోగించే పవర్ టిల్లర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధన శాస్త్రవేత్త పూర్ణ దత్తారెడ్డి,జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్‌రెడ్డి,సూక్ష్మ సేద్య ప్రాజెక్ట్ అధికారి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

మిస్ యూనివర్స్ ఆంధ్ర చందన జయరాంకు ఘన సత్కారం

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిస్ యూనివర్స్ ఆంధ్రగా ఎంపికైన చందన జయరాంను శనివారం కుప్పంలో ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన మహిళా దినోత్సవంకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కుప్పంలో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం గర్వంగా ఉందన్నారు. తనకు తన తల్లి, మేనత్త ఆదర్శమని తెలిపారు. మహిళలు ఏదైనా సాధించాలంటే కుటుంబీకుల సహకారం ఎంతో అవసరం అన్నారు. కుప్పం నుంచి తాను మిస్ యూనివర్స్ ఆంధ్రగా ఎంపికయ్యేందుకు ప్రభుత్వం అందించిన సహకారం మరువలేనిదన్నారు. సమాజంలో మహిళల పాత్ర చాలా ఉన్నతమైందన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఆర్డీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఇఇఎస్ఎల్ ప్రతినిధి రీతూసింగ్, మేనేజర్ చేతన, మహిళా నేతలు అనసూయ, భాగ్యలక్ష్మి త్రిలోక్, పద్మమ్మ, సుగుణమ్మ,శారదమ్మ,చందన జయరాం తల్లిదండ్రులు ఉయ్యాల జయరాంరెడ్డి దంపతులు పాల్గొన్నారు

జాతీయ లోక్‌అదాలత్‌లో 268 కేసులు పరిష్కారం

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త స్థానిక కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 268కేసులు పరిష్కరించిన అదనపు సివిల్ జడ్జి పి.వరుణ్ తేజ తెలిపారు. వీటిలో 8 సివిల్ కేసుల ద్వారా 841180లు, 260 క్రిమినల్ కేసుల ద్వారా 1501522రూ.లు బాధితులకు అందేలా ఆదేశాలిచ్చామన్నారు. లోక్‌అదాలత్‌ల ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, డబ్బు కక్షిదారులకు ఆదాఅవుతుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రప్ప, అర్బన్ సిఐ శంకరయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ ఎస్‌డిసిలో మహిళా దినోత్సవం

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త

ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అధ్వర్యంలో కుప్పంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమకు టైలరింగ్, జ్యూట్ బ్యాగులు, ఎంబ్రాయిడరీ, సిల్క్ త్రెడ్ బ్యాంగిల్‌స తయారీలో శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న నారా భువనేశ్వరమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. తమ జీవితాల్లో నారా భువనమ్మ వెలుగులు నింపుతున్నారని పేర్కొంటూ నారా భువనమ్మకు కుప్పం మహిళల తరపున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేశారు. అన్నదాన కార్యక్రమం జరిపారు.

స్వామిత్వ సర్వేను పటిష్టంగా నిర్వహించాలి

కుప్పంరూరల్, మార్చి 8 ప్రభాతవార్త ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో స్వామిత్వ సర్వేను పటిష్టంగా నిర్వహించాలని డిఎల్‌పిఒ రాధాకృష్ణ సూచించారు. శనివారం కుప్పం మండల కార్యాలయంలో స్వామిత్వ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంట్లో స్వామిత్వ సర్వే చేపట్టాలన్నారు. ప్రజల స్థితిగతులు, నివాసాలు, వారి ఆర్థిక పరిస్థితి తదితరాలను విధిగా నమోదు చేయాలన్నారు. అనంతరం సర్వేపై వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

విజయలక్ష్మికి " అభయ బ్రేవరీ " అవార్డు

చౌడేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త ప్రముఖ సామాజక సేవకురాలు విజయలక్ష్మిని అభయ బ్రేవరీ అవార్డు వరించింది. మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ బాలసముద్రంకు చెందిన విజయలక్ష్మి విద్యార్థి దశ నుంచి మహిళా సాధికారతపై పాటుపడుతోంది. ఇందుకు గాను అభయ బ్రేవరీ అవార్డుతో సత్కరించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో విజయలక్ష్మికి అవార్డును ప్రధానం చేసారు. దేశంలో అత్యాచారాలు పెరుగుతున్న తరుణంలో అత్యాచార రహిత భారతదేశాన్ని చూడాలన్న ఆకాంక్షతో ఆమె ముందుకు వెళుతోంది మహిళలకు విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి రంగాల్లో తన వంతు సాయం చేస్తూ అందరి మన్నలను పొందుతోంది. అభయ బ్రేవరీ అవార్డు రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని విజయక్ష్మి తెలిపింది. అవార్డును తీసుకోవడం పట్ల మండల ప్రజలు అభినందనలు తెలుపారు. విజయలక్ష్మి తేదేపా యువనేత మాదిరాజు ప్రదీప్‌రాజు సతీమణి, సీనియర్ నాయకుడు మాదిరాజు వెంకట్రమణరాజు కోడలు.

రాజశేఖర్ దీక్షితులకు " గౌరవ డాక్టరేట్ " ప్రదానం

చౌడేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో ప్రధానార్చకుడుగా వున్న రాజశేఖర్ దీక్షితులకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసారు. పశ్చిమ బంగా కలకత్తాలో దేశ స్థాయి బ్రాహ్మణ సమ్మేళనం జరిగింది. రాజశేఖర్ దీక్షితులు వేద శాస్త్రంలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ హెరిటేజ్, విశ్వజ్యోతి విద్యాపతి సంస్కృత మహా విద్యాలయం వారు ఆయన్ను ఆగమ విభూషణ్ అవార్డునందించి గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసారు. ఈ అవార్డును తెలంగాణా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా రాజశేఖర్ దీక్షితులు అందుకొన్నారు. అవార్డు దక్కడం పట్ల బ్రాహ్మణ లోకం ఆయన్ను అభినందనలతో ముంచెత్తుతోంది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పూతలపట్టు, మార్చి 8, ప్రభాతవార్త అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం తండ్రి సమానుడు, పెద్దాయన వైఎస్ఆర్‌సిపి రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మర్యా దపూర్వకంగా తిరుపతిలో ఆయన స్వగృహంలో పూత లపట్టు వైసీపీ నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వైఎస్ఆర్‌సిపి రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరామి రామచంద్రారెడ్డి ఆమెకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నడిమూరు ఘాట్‌లో లారీ బోల్తా

కుప్పంరూరల్, మార్చి 8 ప్రభాతవార్త కుప్పం మీదుగా తమిళనాడు రాష్ట్రానికి కలప లోడ్డుతో వెళ్తున్న ఓ లారీ కుప్పం – కృష్ణగిరి జాతీయ రహదారిలో నడిమూరు ఘాట్ సమీపంలో ప్రమాదకర మలుపులో బోల్తా పడింది. డ్రైవర్, క్లీనర్‌లకు గాయాలైనట్లు తెలిసింది.

మహిళా సాధికారికతకు చర్యలు తీసుకోవాలి

రామచంద్రాపురం, మార్చి 8 ప్రభాతవార్త : మహిళా సాధికారికతకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా బీజేపీ కార్యదర్శి కాయం హరినా థరెడ్డి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిని కోరారు. రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ హఠన్మరణం

శ్రీకాళహస్తి,మార్చి 8 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్ ఆవుల జయరాం హఠన్మరణం చెందారు. శ్రీకాళహస్తి రాజకీయ చరిత్రలో పవార్ కుటుంబంతో సన్నిహితంగా వ్యవహరిస్తూ శాంతారాంజెపవార్‌కు ముఖ్య అనుగుడుగా ఉన్న ఆవుల జయరాంకు ఆ కుటుంబం శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు డైరెక్టర్‌గా అవకాశం కల్పించారు. ఆయన రెండుసార్లు డైరెక్టర్‌గా వ్యవహరించారు. టౌన్ బ్యాంకు అభివృద్ధితో పాటు ప్రజలకు రుణాలిప్పించటంలో కీలకంగా వ్యవహరించారు. పట్టణంలోని పలువురికి సుపరిచయస్తుడైన జయరాం కలగొలపుగా వ్యవహరించే వారు.ఆయన మృతికి పివిఆర్ గ్రూప్స్ నిర్వాహకులు ప్రతాప్‌రావు,జనార్ధన్‌రావు,పరమేశ్వరరావు,ముకుందరావు ఇతర కుటుంబస భ్యులు శ్రీకాళ హస్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గాజుల సత్యనారాయణ,కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకు అధికారులు సిబ్బంది నివాళులర్పించారు.మధ్యాహ్నం వారి ఇంటి వద్ద నుంచి అంత్య క్రియలు జరిగాయి.

నాసా స్పేస్ పోటీల్లో శ్రీ చైతన్య ఘన విజయం

శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార్త నాసా స్పేస్ పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఘన విజయం సాధించినట్లు మేనేజమెంట్ మీడియాకు తెలిపారు. ఇటీవల దేశ వ్యాప్తంగా నాసా ఎన్ ఎస్ ఎస్ నిర్వహించిన లివింగ్ ఇన్ హెల్తీ స్పేస్ పోటీలు 2024-25లో శ్రీకాళహస్తి పట్టణంలోని జయరామా రావు వీధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థులు రీ జనరేటివ్ అగ్రికల్చర్ బియాండ్ ఎర్త్ అనే అంశంపై చేసిన ప్రాజెక్టు స్టేట్ లెవల్ మొదటి స్థానాన్ని సాదించి పాఠశాలకు మంచి పేరు తెచ్చిందన్నారు.ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు మాట్లాడుతు ఇలాంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొని విజయం సాధించటం వారి పురోభివృద్ధితో పాటు కళాశాల మనుగడకు దోహదపడుతుందని వివరించారు.సంస్థ ఎజిఎం మాట్లాడుతూ చిన్న వయస్సులోనే నాసావంటి కార్యక్రమాల్లో విజయాలను పొందటం గొప్ప విషయమన్నారు. ఎ.అశ్విన్‌కుమార్, డి.యువతేజ, వి.మునిలిఖిత్, పి.శ్రీదేవిశ్రీ పాదసాయి.వీ నిహాల్ రామ్, ఎస్ కీర్తి జ్ఞాన రోహాన్‌ను ప్రోత్సహక పతకాలతో పాటు సర్టిఫికేట్లను మెడల్స్‌తో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో ఆకాడమి డీన్ శంకర్,స ఇ.బ్యాచ్ గిరిజ,ఇంచార్జి బబాలసుబ్రణ్యం,ఏఓ శివకృష్ణమరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సిఐకు ప్రజానాట్యమండలి సన్మానం

శ్రీకాళహస్తి,మార్చి 8 ప్రభాతవార్త శ్రీకాళహస్తి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ లావణ్యను తిరుపతి జిల్లా ప్రజానాట్యమండలి సారధ్యంతో శనివారం సత్కరించారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా చిత్తశుద్ధితో పని చేస్తున్న లావణ్య సేవలను గుర్తించి ఆమెను ప్రజానాట్యమండలి చారులత సత్కరించారు. ఈకార్యక్రమాల్లో రాష్ట్రోపాధ్యాయ సంఘం అదనపు కార్యదర్శి దేవేంద్రపెరిమిడిల సారధ్యంలో దుశ్శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ప్రతి మహిళ ఎప్పటికి ఒక చైతన్య దీప్తిలా ఆదర్శంగా నిలవాలని మద్యపాన రహిత పోగాకు రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ఎదుగలతో పాటు పోషణ, ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలి

తిరుపతిరూరల్, మార్చి 8 ప్రభాతవార్త: మహిళలు ఆర్థిక స్వాలంభనతో పోషణ, ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని ఎపిజిఇఎ మహిళా అధ్యక్షరాలు శాంతిదుర్గ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం రాస్ సమావేశ మందిరములో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎపిజిఇఎ స్టేట్ ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఎర్రచందనం స్మగ్లింగ్ నియంత్రణలో కూడా రాణిస్తున్నారని తెలిపారు. అతిధిగా విచ్చేసిన సైకాలజిస్టు గాలి పుష్పలత మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ లేనందున పిల్లలపై సంరక్షణ కరువైందన్నారు. పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని, దేశం పట్ల బాధ్యతాయుతంగా ఉండేలా వారిని ప్రోత్సహించాలన్నారు. మహిళలు ఆరోగ్యంపై దృష్టి పెట్టి, హెల్త్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు, నాగమణి, చిట్టెమ్మ, రేవతి, సుధారాణి, శ్రీనివాసులు, ఉమామాధవి, మంజుల పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

తిరుపతిరూరల్, మార్చి 8 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని చిగురువాడ గ్రామ పంచాయతీ కార్యధర్శి ముత్యాల లక్ష్మీదేవి తెలిపారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పంచాయతీ కార్యాలయంలో మహిళా గ్రామ నిర్వహించి, మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైనందిన జీవితంలో మహిళల పాత్ర కీలకమన్నారు. కుటుంబ వ్యవస్థలోను, సమాజ రూపకల్పనలోను స్త్రీలు ప్రధాన భూమికను పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని మహిళలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీ ఐతేపల్లి

చంద్రగిరి, మార్చి 8 ప్రభాతవార్త: ఉమెన్ ఫ్రెండ్లీ గ్రామ పంచాయతీగా ఐతేపల్లి ఎంపికైనట్లు డిపిఓ డి.సుశీలాదేవి తెలిపారు. ఐతేపల్లి సచివాలయంలో శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతీ ఎన్నికలలో విజేతలుగా నిలిచిన మహిళా ప్రజా ప్రతినిధులను (సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు) ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీలుగా 26 ఎంపిక కాగా ఇందులో తిరుపతి జిల్లా నుండి ఐతేపల్లి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచినట్లు తెలిపారు. పంచాయతీలో సర్పంచ్ జిల్లా, ప్రజా ప్రతినిధులతో పాటు మండల విద్యాశాఖ అధికారి శ్రీవరం లలితకుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి నాగమణి అందరూ మహిళలే కావడంతో ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయితీగా ఘనత వహించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో పంచాయతీ మరింత పురోగతి సాధించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

స్టెప్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

.తొట్టంబేడు, మార్చి 8 ప్రభాతవార్త అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్టెప్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రమీలమ మాట్లాడుతూ నేటి తరంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళలు అభివృద్ధి చెందిన నాడే సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళల పట్ల వివక్షత చూపరాదని ఎక్కడైతే మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రమీలమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఈడి సుధాకర్‌రెడ్డి, మరియు స్టెప్స్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

.తొట్టంబేడు, మార్చి 8 ప్రభాతవార్త అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఉన్న సరస్వతీబాయి పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో 36మందికి పైగా మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. శ్రీకాళహస్తి మండల విద్యాశాఖాధికారి భువనేశ్వరి మాట్లాడుతూ మహిళలు అన్నింటా ముందుండాలని సమాజానికి అవసరమైన నైతిక విలువలు గల పౌరులకు అందించే దిశగా ఉపాధ్యాయినిలు విద్యార్థులను మలచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌బి ఉన్నత పాఠశాల హెచ్ఎం బృందాదేవి, తిరుపతి జిల్లా ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ కన్వీనర్ చెంచురాజు, పిళ్ళారి పౌండేషన్ డైరెక్టర్ మురళి, పట్టణ ఎపిటిఎఫ్ గౌరవాధ్యక్షులు హేమకుమార్,అధ్యక్షప్రధానకార్యదర్శులు,సురేష్‌బాబు, చంద్రశేఖర్, మధు, గజేంద్ర దిలీప్ పాల్గొన్నారు

సమిష్టి సహకారంతోనే మండలాభివృద్ధి : ఎంపిపి

వెదురుకుప్పం, మార్చి 8 ప్రభాతవార్త : ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి సహకారంతోనే అన్నిరంగాలలో మండలాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిపి బండి నాగరాణి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలోగల సమావేశ మందిరంలో శనివారం ఎంపిపి నాగరాణి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం అన్నిరంగాలలో ప్రగతి పథంలో ముందుకు సాగాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పనితీరును మెరుగుపరుచుకుని పేదలకు న్యాయం జరిగేలా పనిచేయాలని సూచించారు. అనంతరం శాఖాల వారిగా సమీక్ష కార్యక్రమం చేపట్టారు. అధికారులు వారివారి శాఖాలలో చేపట్టిన పనులు ప్రగతి నివేధిక సభలో చర్చించారు. సందర్భంలో జడ్పీటిసీ సభ్యులు చలం పాత్యం సుకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పంచాయితీలలో సర్పంచులకు ప్రాధాన్యత తగ్గిందని ఆరోపించారు. అభివృద్ధి పనులు చేయడంలో సర్పంచులు అనుమతులు లేకుండా ఇష్టారాజ్యాంగా చేపట్టడం సరికాదని వారికి ఇవ్వాలసిన ప్రాధాన్యత, గుర్తింపునివ్వాలని సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో గంటావారిపల్లె సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, కురివికుప్పం సర్పంచ్ అబ్బులయ్య జోక్యం చేసుకుని వాధనకు దిగడంతో సభ రసభాసాగా మారింది. దేవరగుడిపల్లె సర్పంచ్ ఆశీర్వాదం మాట్లాడుతూ గోకుల షేడ్లు నిర్మాణంలో అధికారులు ఏకపక్ష దొరణితో వ్యవహరించారనొ ఆరోపిస్తూ, పశుసంవర్ధకశాఖాధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా సభలోకి ఓ సర్పంచ్ భర్త దర్జాగా వచ్చి కూర్చోవడం సభ మర్యాదలకు ఎంతటి గౌరవం ఇస్తున్నారో తెలుస్తుందని విమర్శలు వినిపిస్తున్నాయి. సమీక్ష అనంతరం సభముగింపు సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో చవటగుంట, పచ్చికాపల్లం, దేవళంపేట కూడలిలో వారం వారం జరిగే వారపు సంత రోజు ట్రాఫిక్ అంతరాయం జరగకుండా పోలీసులు చర్యలు తీసుకునివిక్రయదారులకు,కొనుగోలుదారులకు సౌకర్యం కల్పించాలని సూచించారు.ఎంపిడివో అమర్నాథ్, డిప్యూటీ తహశీల్దార్ కోమల, ఎంపిటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య మార్చి 8 ప్రభాత వార్త స్థానిక తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ తిరుపతి శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయలు అధ్యక్షతన శనివారం అత్యంత ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం ఎల్ నాయుడు హాజరయ్యారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి,కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలదండ వేసి పూజా కార్యక్రమం చేయడం జరిగినది. ముఖ్య అతిథిగా హాజరైన కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు తల్లిగా చెల్లిగా భార్యగా చక్కటి పాత్రను పోషిస్తూ, మంచి గృహిణిగా, ఉద్యోగస్తురాలిగా,నాయకురాలిగా,కార్యసాధకురాలిగా అనేక రంగాలలో మహిళలు రాణిస్తున్నారని,త్యాగానికి, ప్రతిరూపాలని,మహిళలకు గౌరవం ఇవ్వడం,సమాన హక్కులు కల్పించడం ద్వారా సమాజం నిజమైన అభివృద్ధిని సాధించగలధని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వాకర్ సంఘం కోశాధికారి వివి రమణ, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, స్వర్ణలత, ఉమాపతి, బండి మధుసూదన్ రెడ్డి, ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది వాకర్స్ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు

చంద్రగిరి, మార్చి 8 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాథ్, సూపరింటెండెంట్ రాజకుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు కె.ఆర్.ఆంజనేయచార్యులు, ఆలయ సిబ్బంది రవిచంద్రన్, ఘనాపాటి తిరువెంగడం, జమేదర్ మంకు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఔషధాల తయారీలో నూతన ఆవిష్కరణలు జరగాలి..!

రామచంద్రాపురం, మార్చి 8 ప్రభాతవార్త: ఔషధాల తయారీలో నూతన ఆవిష్కరణలు జరగాలని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు అన్నారు. శనివారం వెంకట్రామాపురంలోని సెవెన్ హిల్స్ కళాశాలలో ఔషధ రూపకల్పన, ఆవిష్కరణ, అభివృద్ధి, ఔషధ శాస్త్రాలలో ప్రపంచ దోరణులపై రెండు రోజుల ఇండో కరేబియన్ అంతర్జాతీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ఫార్మశీ రంగంలో నూతన ఒరవడులు సృష్టిస్తుందన్నారు. వ్యాధులు నయం చేయడంలో ఫార్మా విద్యార్థుల పాత్ర ఎంతైనా వుందన్నారు. ఈ నేపథ్యంలోనే కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.సుమలత, ప్రొఫెసర్ గౌరవ్ గుప్తా, విజయ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మలత, ప్రొఫెసర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

పాకాల, మర్చి 8, ప్రభాతవార్త పాకాల మండలం, కావలివారిపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ పొలకల చెంగలరాయులు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి క్రిష్ణమనేని సావిత్రి గారికి, సెక్రటరీ బషీర, వార్డు మెంబర్లు విజయ వెంకటరత్నమ్మ, అంగన్వాడీ సిబ్బంది ప్రభావతి దివ్య మరియు మహిళా సంఘమిత్ర లక్ష్మిదేవి వీరందరికీ సర్పంచ్ చెంగలరాయులు, తెలుగు యువత ఇడగొట్టి రాము శాలువాలతో సత్కరించి గ్రామ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు చెప్పి స్వీట్స్ పంచడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం, మహిళలందరికీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండు బాటులో ఉంటుందని, సెక్రటరీ మాట్లాడుతూ మహిళలందరూ అన్ని రంగాలలో ముందుండాలని, సావిత్రి మాట్లాడుతూ మహిళలు ఇంట్లోకే పరిమితం కాదు అంతర్జాతీయంగా ఎదగడానికి ఎన్డీఏ ప్రభుత్వ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

ఎంఎల్‌ప పురోభివృద్ధి తట్టుకోలేక మాజీ ఎంఎల్‌ప ఆక్రోశం

శ్రీకాళహస్తి,మార్చి 8 ప్రభాతవార్త శ్రీకాళహస్తి యువ శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి స్వల్పకాలంలో చేపట్టిన అభివృద్ధిని తట్టుకోలేక ఇటీవల జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించినందుకు వస్తున్న మంచిపేరును జీర్ణించుకోలేక మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు ఆక్రోశం వెళ్ళబుచ్చటం తగదని శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం క్యాడర్‌ధ్వజమెత్తారు.మాజీ ఎంఎల్‌ఏ ఎస్‌సివి నాయుడు తన స్థాయికి దిగజారి సలహాలు తీసుకునే దాక పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఓటేరు చెరువు భూమి ఆక్రమణలకు సంబంధించి పలువరు రైతులు ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకురావటంతో ఆ భూములను పరిరక్షించాలని ఎంఎల్‌ఏ అసెంబ్లీలో ప్రస్తావించారు తప్ప ఎస్‌సివి నాయుడు పేరు ప్రస్తావించారా? అని ప్రశ్నించారు. బినామీలను రైతులుగా చూపి అండగా ఉంటాననటం ఆయన నిజస్వరూపాన్ని చెప్పకనే తెలియజేస్తోందని క్యాడర్ ధ్వజమెత్తారు.స్వచ్ఛమైన రికార్డులు ఉంటే రికార్డులే సాక్ష్యం చెబుతాయి కదా? అన్నారు. చంద్రగిరి మాజీ ఎంఎల్‌ఏ భాస్కర్‌రెడ్డితో పాటు మరి కొందరు వైపాకా నేతలతో ఎస్‌సివికి సంబందం ఉందన్న విషయం అందరికి తెలిసిందే అన్నారు.గతంలో ఐదేళ్ళ పాటు వైకాపాలో ఉన్న ఆయన అప్పటి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సాగించిన అరాచక పాలనపై ఏ నాడైనా పెదవి విప్పారా? ఆయన్ను ప్రసంశించటం గమనిస్తే ఆయనతో నేటికి ఉన్న సత్సంబధాలను వెల్లడి చేస్తున్నాయన్నారు.బొజ్జల కుటుంబంపై నిందారారోపణలు చేస్తే రాబోవు రోజుల్లో యుద్ధం తప్పదని హెచ్చరించారు. విలేకరుల సమావేశాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు ఏర్పాటు చేసి ఆయన ప్రసంగించారు. విలేకరుల సమావేశంలో మాజీ పాలసొసైటి చైర్మెన్ రావిళ్ళ మునిరాజానాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కామేష్‌యాదవ్,గాలి మురళీనాయుడు,తాటిపర్తి ఈశ్వర్‌రెడ్డి, మిన్నల్ రవి, పేట బాలాజి, నాగరాజునాయుడు,కాసరం రమేష్, గబత్తిరెడ్డి, బుజ్జినాయుడు, మునస్వామి నాయుడు, ప్రతాప్‌రెడ్డి, చిన్నరెడ్డి, బాబునాయుడు సుబ్బయ్య, గాదిపాకుల గోపి, అశ్వత్థమ,షాకీర్‌అలి, దుర్గా ప్రసాద్, వినయ్,కృష్ణయాదవ్, రాజా, చరణ్, సుబ్రమణ్యం నాయుడు, సుమతి,మల్లీశ్వరి, బి.రేణుకమ్మ, కుమారి, సుప్రజ,రమాదేవి, అనూష, ప్రతాప్,శోభన్, మునిరాజాయాదవ్, ఎంఎఎస్‌రెడ్డి, రామచంద్రయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మహిళలను సత్కరించిన జనసేన

శ్రీకాళహస్తి,మార్చి 8 ప్రభాత వార్త అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ ని యోజకవర్గ ఇన్ చార్జి వినూత కోట సారధ్యంలో మున్సిపల్ కార్మికులను సన్మానించారు.వారికి చీరలను అందించారు.శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోటకు చెందిన గోపాలవనంలోని తన నివాసగృహం వద్ద మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న మహిళా కార్మికులను సత్కరించారు. ఈ సందర్భంగా వినూత మాట్లాడుతూ ప్రతి రోజూ సూర్యోదయానికి ముందే లేచి పట్టణాన్ని శుభ్రం చేసి మన ఆరోగ్యాలను కాపాడే మహిళా మున్సిపల్ కార్మికులను సత్కరించటం తన అదృష్టం అన్నారు.వీర మహిళలు భాగ్యలక్ష్మీ, శారద, రాజ్యలక్ష్మీ, లక్ష్మీ కవిత,పుష్ప,గాయత్రి,నిర్మల జనసేన నాయకులు పాల్గొన్నారు.

మహిళ లేకుంటే మానవజాతికి మనుగడ లేదు

శ్రీకాళహస్తి,మార్చి 8 ప్రభాతవార్త మహిళా జాతి అనేది లేక పోతే మానవ జాతి మనుగడలేదని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు అన్నారు. శనివారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎపిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్‌టిసిలో పని చేసే మహిళా ఉద్యోగులను సత్కరించారు.ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల చిత్రపటాలనుఅందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ఉద్యోగులనుగురించి మాట్లాడుతూ ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు.మహిళ తల్లిగా,చెల్లిగా, అక్కగ, భర్యగా అన్ని రకాల సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో ఎపిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్‌యూనియన్ నాయకకులు పసుపులేటి శ్రీనివాస్‌కుమార్, జిపిఎస్‌అధికారి ఆచారి లింగమూర్తి, కుప్పయ్య, గోవర్ధన్, సునీల్, ఎంఎస్,మణ్యం, ఎం.శాంతమ్మ, గురవమ్మ, రాజ్యలక్ష్మీ భవాని, ఉస,నిర్మలమ్మ నిర్మల,సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో వుండాలి

బిజెపి నేత ఎం.నిషిధరాజు

పుత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో వుండాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఎం.నిషిధ రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక హిమజ డిగ్రీ కాలేజీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఇంటికి, సమాజానికి వెలుగు ఇస్తున్న మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. భవిష్యత్‌లో ఇదే ఒరవడి కొనసాగించాలని ఆకాంక్షించారు. అధ్యక్షత వహించిన మహిళా మోర్చా పుత్తూరు మండల అధ్యక్షురాలు భువనేశ్వరి మాట్లాడుతూ ఇంటిని దిద్దుకోవడంతో పాటు మహిళలు సామాజిక ధృక్పథం కలిగి వుండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తులసి, వరలక్ష్మి, జి.పుష్ప, వనిత, గీత, హమాస, విజయమ్మ, కాలేజీ అధ్యాపకులు అవంతి, శిల్ప, అరుణ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ లేకపోతే సృష్టే లేదు: ప్రిన్సిపల్

పుత్తూరు, మార్చి 8 ప్రభాతవార్త : స్త్రీలు గౌరవించబడిన సమాజమే దేవతలకు నిలయమని, స్త్రీ లేకపోతే సృష్టే లేదని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. శనివారం కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సాధించిన విజయాలను గుర్తు చేసుకునేందుకు ప్రతి ఏడాది మారి 8వ తేదీన అంతర్జాతీయ స్థాయిలో మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. పిల్లలు, కుటుంబ అభివృద్ధిలో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తారన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం మరింత కష్టపడాల్సిన అవసరం వుందన్నారు. కాలేజీ మహిళా సాధికార సంస్థ కన్వీనర్ డాక్టర్ కందేరి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు తమ కలల సాధన, సాధికారత సాధించుకునేందుకు పురుషుల సహకారం అవసరమని తెలిపారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళల హక్కులను గౌరవించాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, వి.వీరయ్య, అధ్యాపకులు డాక్టర్

గూడూరు డివిజన్

మహిళా పోలీసులకు సన్మానం

సూళ్లూరుపేట, మార్చి 8 ప్రభాతవార్త : పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా పోలీసులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పోలీసుస్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళా పోలీసులు విధి నిర్వహణలో మగవారికి ధీటుగా పనిచేస్తూ పోలీసు ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్నారని తెలిపారు. వారు ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ మరోవైపు పోలీసు కర్తవ్య నిర్వహణలో భాగంగా సమాజానికి తమవంతు సేవలు అందించడం ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కోట, మార్చి 8 ప్రభాతవార్త : కోటలోని వెలుగు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం అనిలకుమారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన, లింగసమానత్వం, మహిళా సాధికారత దిశగా ముందడుగు వేయాలని కోరారు. గత 30 ఏళ్ల క్రితం మహిళలు ఆర్థికంగా ఎదిగేలా డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టారని, తద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తూ కుటుంబాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని చెప్పారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిసిలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

నాయుడుపేట, మార్చి 8 ప్రభాతవార్త : సూళ్ళూరుపేట డిపోకు చెందిన నూతన బస్సును ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ సూళ్ళూరుపేట డిపోకు మంజూరైన నూతన బస్సు నెల్లూరు-తిరుపతి మార్గంలో ప్రయాణించడం జరుగుతుందన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఈమార్గంలో నూతన బస్సును మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం, పార్థసారధి, మాజీ వ్యవసాయ మార్కటింగ్ చేర్మేన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపాల్టి వైస్‌చెర్మేన్ 786రపి, నెలవల రాజేష్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉయ్యాల ప్రవీణ్,ఆర్టిసి డిపోమేనేజర్ మల్లికార్జున్ తదితర తెదేపా నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

గిరిజన మహిళలకు చీరలు పంపిణీ

సూళ్లూరుపేట, మార్చి 8ప్రభాతవార్త:పట్టణంలోని వావ్ స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాపూజీ కాలనీలోని గిరిజన మహిళలకు శనివారం చీరలు పంపిణీ చేశారు. వావ్ సంస్థ అధ్యక్షురాలు నాదెండ్ల శాంతకుమారి ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు రంగవల్లులు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం వీరికి స్వీట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ గిరిజన కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూర్యకుమారి, లక్ష్మి, చెంగమ్మ, సీత, రాధిక, శారద తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం!

నాయుడుపేట, మార్చి 8 ప్రభాతవార్త : పెళ్ళకూరు మండలంలోని తాళ్వయిపాడు జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డుప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. నెల్లూరుకు చెందిన షిరీషా, సతీష్ ఇద్దరు స్నేహితులు బెంగుళూరు నుండి కారులో నెల్లూరుకు వెళుతుండగా మార్గమధ్యలో పెళ్ళకూరు మండలం తాళ్వయిపాడు బ్రిడ్జివద్దకు వచ్చేసరికి ఆదుమరచి నిద్రపోవడంతో కారు ఒక్కసారిగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో కారు డ్రైవింగ్ చేస్తున్న సతీష్(40) అకడికక్కడే మృతిచెందగా షిరీషా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి క్షతగాత్రుడిని 108 సహాయంతో చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకొన్న పెళ్ళకూరు ఎస్సై నాగరాజు తన సిబ్బందితో కలిసి ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పంచనామ నిమిత్తం అంబులెన్స్‌లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగివున్న ఆర్టిసీ బస్సును ఢీకొన్న లారీ :

పెళ్ళకూరు మండలంలోని పెన్నెపల్లివద్ద జాతీయరహదారిపై ఆగివున్న ఆర్టిసిబస్సును వెనుక నుండి లారీ డీకొనడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం జరిగింది.పోలీసుల సమాచారం మెరకు ఆర్టిసీ బస్సు బెంగుళూరు నుండి ప్రయాణికులతో నెల్లూరుకు వెళుతుండగా మార్గమధ్యలో పెళ్ళకూరు మండలం పెన్నెపల్లి వద్దకు వచ్చేసరికి బస్సులోని ప్రయాణికుడు బస్సుఆపి దిగుతుండగా అదేమార్గంలో వెనుకనుండి అతివేగంగా వస్తున్న లారీ ప్రమాదవశాత్తు ఆర్టిసీ బస్సును ఢీ కొంది. దీంతో బస్సునుండి కిందకు దిగుతున్న ప్రయాణికుడు పర్విణ్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి క్షతగాత్రుడను 108సహాయంతో చికిత్సనిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఆత్మవిశ్వాసమే ఆలంబనగా!

కోట, మార్చి 8 ప్రభాతవార్త: ఆత్మవిశ్వాసమే ఆలంబనగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఓ.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఎన్‌బికెఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో ఉమన్ ఎంపర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని కళాశాల మేనేజర్ రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

డాక్టర్ తాజుద్దిన్‌కు ఘన సన్మానం

సూళ్లూరుపేట, మార్చి 8 ప్రభాతవార్త : డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం ట్రస్టు ఫౌండర్ ఛైర్మన్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ తాజుద్దిన్‌ను శనివారం స్థానిక నేతలు ఘనంగా సన్మానించారు. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన తాజుద్దిన్ సూళ్లూరుపేటకు విచ్చేసిన సందర్భంగా ఆయనను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు బైరి పార్థసారధిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు పొన్నా కాటయ్య, దళిత నాయకులు బూరద మనోహర్, వల్లూరు శ్యామసుందర్‌లు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే నెలవల

సూళ్లూరుపేట, మార్చి 8 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని తెలుగుదేశం పార్టీ మహిళా శాసన సభ్యులు, మంత్రులతో కలిసి రాష్ట్ర ఐటి, విద్యా శాఖమంత్రి నారా లోకేష్‌ను శనివారం కలిశారు. ఈ సందర్భంగా తనను కలిసిన తెలుగుదేశం పార్టీ మహిళా శాసన సభ్యులు, మంత్రుల బృందానికి నారా లోకేష్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను గుర్తించి మంత్రులు, మహిళా శాసనసభ్యులు ప్రజల సమస్యల కోసం పనిచేసి పార్టీకి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వంగలపూడి అనిత, పరిటాల సునీల, నెలవల విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కాసింగాడుకుప్పంలో మహిళా దినోత్సవం

తడ, మార్చి 8 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తడ మండలం కారూరు గ్రామ పంచాయతీ కాసింగాడుకుప్పంలో శనివారం పలువురు మహిళలను సన్మానించారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు రఘురామయ్య, సంధ్యాలక్ష్మి, ఆశా వర్కర్ సంగీత తదితరుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిపారు. పంచాయతీ సర్పంచ్ నిత్య, ఎఎన్ఎం పార్వతి, ఆయా శశికళ, వంట మాస్టర్ బాలమ్మలను సన్మానించారు. మహిళల గొప్పతనం గురించి ఉపాధ్యాయులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు కూడా పంచారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో... 1223 కేసులు పరిష్కారం

సూళ్లూరుపేట, మార్చి 8 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1223 కేసులు పరిష్కారమయ్యాయి. నెల్లూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణకుమార్ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ జరిగింది.స్థానికంగా ఉన్న న్యాయమూర్తులు ట్రైనింగ్‌లో ఉండటంతో జిల్లా న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఈ కేసులు పరిష్కారమయ్యాయి.

గంథ మహోత్సవానికి సహకరించండి : ఎమ్మెల్యే

నాయుడుపేట, మార్చి 8 ప్రభాతవార్త : పట్టణంలోని దర్గాసెంటరులో ఉన్న అమీషావలి గంథమహోత్స వానికి అందరు కలిసి సహకరిం చాలని సూళ్ళూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ కోరారు. శనివార ం నాయుడు పేట అతిథిగృహంలో అఖిలపక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లడుతూ అనివార్య కారణాలతో గత పదిసంవత్సరాల నుండి అమీషావలి గంథ మహోత్సవం నిర్వహించకుండా నిలిపేసి ఉన్నారని తెలిపారు. ఈఏడాది అందరి సహకారంతో సమస్వయంగా కలిసి ఏప్రిల్ 3,4,5తేదిల్లో అమీషావలి గంథమహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సూళ్ళూరు పేట తెదేపా ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం,మాజీ వ్యవసాయ మార్కెటింగ్ చేర్మేన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు 786రపి, వైసిపిజిల్లా ఆర్గనైజింగ్ సెక్రేటరి కామిరెడ్డి రాజారెడ్డి,లాయర్ చదలవాడ కుమార్, పసల గంగాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

నాయుడుపేట,మార్చి 8 ప్రభాతవార్త: పట్టణంలోని అంబేధ్కర్ భవనంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను మున్సిపార్టీ కమిషనర్ పజులుల్లా ఆధ్వర్యంలో అధికారులు శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మున్సిపాల్టి చెర్మేన్ కటకం దీపికలను తెదేపా నాయకులు, అధికారులు, కౌన్సిలర్లు కలిసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం, మాజీ వ్యవసాయ మార్కెటింగ్ చేర్మేన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి,మున్సిపాల్టి వైస్‌చేర్మేన్ 786రపి, సుబ్బారావు, పార్థసారధి తదితర తెదేపా నాయకులు, కౌన్సిలర్లు,ఉన్నారు.

బోర్‌వెల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నాయుడుపేట, మార్చి 8 ప్రభాతవార్త: పట్టణంలోని స్వర్ణముఖినది సమీపంలో నూతనంగా వేస్తున్న బోర్‌వెల్‌ను సూళ్ళూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ చేతులు మీదుగా శనివారం ప్రారంభి ంచారు. అదే విధంగా నాయుడు పేటలో దోమల నివారణకు నూతనంగా కొనుగోలు చేసిన 6ఆర్ఎఫ్-9రైడ్ మిషన్‌లను ప్రారంబించారు.అనంతరం పాత తహసిల్దార్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయించిన 48సెంట్లు స్థలాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ పట్టణంలో దోమలు నివారించేందుకు మిషన్లు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు.ఆమె వెంట మున్సిపాల్టి చెర్మన్ కటకం దీపిక,వైస్ చెర్మన్ 786రపి,కమిషనర్ పజులుల్లా, మున్సిపాల్టి కౌన్సిలర్లు తదితర సిబ్బంది ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన పది ప్రశ్నాపత్రాలు

బాలాయపల్లి, మార్చి 8 ప్రభాతవార్త : ఈనెల 17 నుంచి 31వ తేదీ వరకు జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాలు బాలాయపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరినట్లు ఎంఈఓ తోట వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ప్రశ్న పత్రాలు తిరుపతి జిల్లా డీఈఓ కార్యాలయం నుంచి బాలాయపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వచ్చినట్లు వివరించారు. జయంపు కేంద్రంలో 75 మంది విద్యార్థులు, బాలయపల్లి కేంద్రంలో 124 మంది విద్యార్థులు మొత్తం 199 మంది విద్యార్థులు మండలంలో పరీక్షలు వ్రాస్తున్నట్లు వివరించారు. సదరు ప్రశ్నా పత్రాలను సీల్డ్ ట్రంకు బాక్సుల్లో ఏర్పాటుచేసి పోలీస్ స్టేషన్లో భద్రపరిచినట్లు ఎంఈఓ తెలిపారు. ప్రశ్నాపత్రాలను డిపార్ట్మెంట్ చీఫ్ ఆఫీసర్లు శ్రీనివాసులు, కోటేశ్వరరావు, లక్ష్మి నారాయణ, మహేష్, ఎంఈఓలు బాబయ్య, ప్రదీప్ కుమార్‌లు తీసుకొని భద్రపరిచారు. ఎస్సై కామినేని గోపి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్షా సమయంలో 144 సెక్షన్ విధిస్తున్నట్లు ఎస్సై గోపి తెలిపారు. ఫోటో

లోక్ అదాలత్‌లో కేసులు రాజీ పడిన కక్షిదారులు

వెంకటగిరి, మార్చి 8 ప్రభాతవార్త : లోకదాలత్‌లో కేసులు రాజీ పడిన కక్షజాలు కలిసిమెలిసి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి ఓ అనూష తెలిపారు. వెంకటగిరి కోర్టు కోర్టులో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ కేసు రాజభాని వారు మరల వివాదాలకు పోకుండా కలిసి మెలిసి ఉండాలని సూచించారు. చిన్నపాటి కేసుల్లో కోర్టు చుట్టూరు తిరిగి కాలనీ వృధా చేసుకోకూడదని తెలిపారు. వెంకటగిరి డక్కిలి బాలాయపల్లి మండలాల్లోని పలుకేసులను రాజి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

త్వరితగతిన గృహాల నిర్మాణం చేయాలి : ఎమ్మెల్యే

వెంకటగిరి, మార్చి 8 ప్రభాతవార్త : గృహాల నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అధికారులు ఆదేశించారు. అధికారులతో కలిసి ఆయన గృహ నిర్మాణ పనులను పరిశీలిం చారు. పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని తెలిపారు.

సర్వే మొదటి స్థానంలో నిలవాలి : ఎంపీడీవో

వాకాడు, మార్చి 8 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హౌస్ టు హౌస్ సర్వే త్వరితగతిన పూర్తి చేసి వాకాడు మండలంను మొదటి స్థానంలో చేయాలని ఎంపీడీవో శ్రీనివాసులు పంచాయతీ సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలోని జరుగుతున్న సర్వేలను ఎంపీడీవో పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సర్వేలు జరుగుతున్నాయని, సోమవారంలోగా పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట వాకాడు పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, డిజిటల్ సహాయకులు మస్తానయ్య తదితరులు ఉన్నారు.

ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఆపకుండా నడపండి

వాకాడు, మార్చి 8 ప్రభాతవార్త : వాకాడు డిపో నందు గత కొంతకాలంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు రద్దు చేయడంతో కోట వాకాడు టిడిపి నాయకులు శనివారం డిపో మేనేజర్ ఎంసీ పెంచలయ్యను వివరణ కోరారు. ఉన్నతాధికారులు జిల్లా రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు కండక్టర్లు, డ్రైవర్లు తక్కువగా ఉన్న కారణంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నిలిపివే యడం జరిగిందన్నారు. గూడూరు బిజెపి నియోజవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి, టిడిపి నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్‌రెడ్డి, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ జలీల్ భాష, ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్ జిల్లా రైతు విభాగం కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి టిడిపి నాయకులు తాము ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. శాసనసభ్యులు సునీల్‌కుమార్ వాకాడు డిపోలో రద్దుచేసిన సర్వీసులుపై తిరిగి సర్వీసులు పునరుద్ధరణపై అసెంబ్లీలో మాట్లాడతారని డిపో మేనేజర్‌కి పురుషోత్తంరెడ్డి తెలియజేశారు.

లోక్ అదాలత్‌తో కేసులు పరిష్కారం

గూడూరు, మార్చి 8 ప్రభాతవార్త: గూడూరు రెండవ పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్, మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మి పర్వీన్ సుల్తానా బేగం అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కోర్టులో ఉన్న కేసులను తగ్గించి, ప్రజలకు తొందరగా న్యాయం చేయాలనే ఉద్దేశంతో జాతీయ లోక్యదాలత్ అనే కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా ఈ సదవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకుని, రాజీపడి తమ కేసులను పరిష్కరించు కోవాలన్నారు. అనంతరం రాజీ పడిన వివిధ కేసులను పరిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బివి.సులోచన రాణి,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పి.శంకరయ్య,ఏపీపీ లక్ష్మీనారాయణ,బార్ ప్రెసిడెంట్ భాస్కరరావు, పోలీసు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

1108 హరినామ సంకీర్తనలు జపిస్తూ తిరుమల నాలుగుమాడా వీధుల్లో ప్రదక్షిణలు చేసిన వాహనమోత సిబ్బంది మరియు పారుపేత్తేదారు హిమగిరి, సూపరిన్‌టెండెంట్ పార్థసారధి తదితరులు - ప్రభాతవార్త, తిరుమల

మహిళా సాధికారతే సీఎం ధ్యేయం

- కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్
- మెప్మాసంఘాలకు 15.42 కోట్ల చెక్కు పంపిణీ!!

కుప్పం, మార్చి 8 ప్రభాతవార్త : మహిళల సాధికారతే సిఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కడ అధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలి న్ పారిశ్రామికవేత్తలుగా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కుప్పంలో మహిళలు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. మహిళలు కుప్పంలో పూలవ్యాపారం అధికంగా చేస్తుంటారని సరైన మార్కెట్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలుసుకుని ఇ-సైకిళ్లను పంపిణీ చేశామన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ వికసిత్ భారత్ - 2047 సందర్భంగా దేశాన్ని ప్రపంచంలోనే తొలి మూడు స్థానాల్లో నిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళల అభివృద్ధిలో కుప్పం ముందుండాలన్నారు. ఇఇఎస్ఎల్ ప్రతినిధి రీతూసింగ్ మాట్లాడుతూ కుప్పం అభివృద్ధికి కడ పిడి చేస్తున్న కృషిని చూసి తాను కూడా ఎదుటివారికి సాయం చేయాలనే ఆలోచనవచ్చింద న్నారు. మహిళలకు శారీరక , మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమన్నారు. అన ంతరం మెప్మా సంఘాల్లోని మహిళలకు 15.42కోట్ల చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మిస్ యూనివర్స్ ఆంధ్ర చందన జయరాం, తహశీల్దార్ చిట్టిబాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మిల్లెట్ బ్యాంక్ ఫౌండర్ ఛైర్మన్ విశాలాక్షి, మహిళా నేతలు అనసూయ, భాగ్యలక్ష్మి త్రిలోక్, పద్మమ్మ, సుగుణమ్మ, శారదమ్మ, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ ఎంపిపి వెంకటేష్, కార్పోరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, రామకుప్పం, శాంతిపురం మండల టిడిపి అధ్యక్షులు ఆనందరెడ్డి, విశ్వనాథనాయుడు, నేతలు కన్నన్, రవి, జిఎం రాజు, జనసేన నరేష్, బిజెపి శివశంకర్, మహేంద్ర, జయరాంనాయుడు, కౌన్సిలర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంరక్షణలో మహిళా ఆర్పిఎఫ్

రేణిగుంట మార్చి 8 ప్రభాతవార్త : భారతీయ రైల్వే శాఖలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నందు విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు అభినందనీయులని రేణిగుంట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధుల సేవలో మహిళా పోలీసులు మేరీ సహేలి పేరుతో చేస్తున్న నిర్విరామ సేవలను అభినందిస్తూ శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులను రేణిగుంట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కార్యాలయంలో సన్మానించారు. మేరీ సహిలి ఏర్పడిన తర్వాత ఎంతోమందికి మహిళలకు రైళ్లలో అత్యంత భద్రత లభించిందన్నారు. విశిష్ట సేవలు అందించిన మేరీ సహిలి టీంను అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ ఘనంగా సత్కరించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో రేణిగుంట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సీఐ సందీప్, ఏఎస్ఐపిఎఫ్ నాగేశ్వరరావు, ఏఎస్ఐ రమేష్ బాబు, క్రైమ్ బ్రాంచ్ ఎస్సై జగదీష్, ఇంటెలిజెన్స్ ఆఫీసర్ రఘు, సిబ్బంది మహిళా పోలీసులు పాల్గొన్నారు.

స్వయంశక్తితో తలెత్తుకు జీవించాలి..!

-మహిళా దినోత్సవంలో పులివర్తి సుధారెడ్డి

చంద్రగిరి, మార్చి 8 ప్రభాతవార్త: మహిళలు స్వయం శక్తితో తలెత్తుకుని జీవించాలని ఎంఎల్ఏ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పనపాకం పంచాయతీలో శనివారం ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించడంలో కుట్టుపై శిక్షణ దోహదపడగలదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలో 1283 స్వయం సహాయక సంఘాలకు నిర్వహించిన ఆటల పోటీలను తిలకించి, విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యా వంతులైనప్పుడే...మహిళా సాధికారత : సుగుణమ్మ

తిరుపతి విద్య, మార్చి 8 ప్రభాతవార్త : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం,విభాగం సంయుక్త ఆధ్వర్యం లో వే ఫౌండేషన్ సహకారంతో శనివారం మహిళా వర్సిటీ లోని సావేరి సెమినార్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెన్నం ఉమ అంతర్జాతీయ మహిళా దినోత్సవ 2025 థీమ్ "ఫర్ అల్ విమెన్ అండ్ గర్ల్స్ రైట్స్, ఈక్వాలిటీ, ఎంపవర్మెంట్" గురించి వివరించారు. విద్యార్థులు సరైన ప్రణాళిక రూపొందించుకొని నిబద్ధతతో కార్యాచరణ చేయడం ద్వారా ఎంచుకున్న లక్ష్యాలను సులువుగా చేరుకోగలర